మెయిన్
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 8
సంచిక : 142
పేజీలు : 3
సోమవారం 15 డిసెంబర్, 2025
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## సెల్ టవర్ ఎక్కిన సర్పంచ్ అభ్యర్థి

**టి మీడియా ,డిసెంబర్ 14, నార్సింగి :**



తన ప్రత్యర్థి ఓటర్లకు డబ్బులు పంచుతున్నా, దాన్ని అరికట్టడంలో అధికార యంత్రాంగం విఫలమైందని ఆగ్రహించిన ఒక సర్పంచ్ అభ్యర్థి, ఆదివారం తెల్లవారుజామున నార్సింగి మండలం నర్సంపల్లి పెద్ద తాండాలో ఉన్న సెల్ టవర్ ఎక్కాడు. పోలింగ్ కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేసినప్పటికీ, పోటీదారుడైన శంకర్ నాయక్ తన ప్రత్యర్థి ఓటుకు రూ. 2,000 పంపిణీ చేసి లబ్ధి పొందుతున్నాడని ఆరోపించారు. ఎన్నికల ప్రచార సమయంలో తన ప్రత్యర్థి అక్రమాలకు పాల్పడుతున్నా, అధికారులు అతడిని ఆపడంలో విఫలమయ్యారని ఆయన ఆరోపించారు. ప్రచార కార్యక్రమాలపై ఆంక్షలు అమల్లో ఉన్నప్పటికీ, తన ప్రత్యర్థి ఓటర్లను ప్రలోభపెట్టడానికి ఇంటింటికీ తిరిగి డబ్బులు పంపిణీ చేశాడని నాయక్ ఆరోపించారు. పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని, సెల్ టవర్ పైనుంచి కిందకు దిగమని అతడిని ఒప్పించారు.

# రెండో విడత కాంగ్రెస్‌కు మద్దతు




- వెయ్యికి పైగా స్థానాల్లో పాగా
- రెండోస్థానంలో బీఆర్ఎస్ మద్దతుదారులు

**టి మీడియా, డిసెంబర్ 14,హైదరాబాద్ బ్యూరో :**

తెలంగాణలో గ్రామపంచాయతీ ఎన్నికల రెండో విడత ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరిగింది . ప్రకటించిన ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీమద్దతుదారులు 1362కు పైగా సర్పంచి స్థానాల్లో విజయాలను తమ ఖాతాలో వేసుకున్నారు. భారత రాష్ట్ర సమితి మద్దతుదారులు 652,బీజేపీ మద్దతుదారులు 171 స్థానాల్లో గెలుపొందారు. 385 స్థానాల్లో ఇతరులు విజయం సాధించారు. రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో మొత్తం 85.86 శాతం పోలింగ్ నమోదైంది.

**స్వల్ప వాగ్వాదం**

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఓటర్లు ఉత్సాహంగా పోలింగ్‌లో పాల్గొన్నారు. వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం నాచినపల్లిలో కాంగ్రెస్, బీఆర్?ఎస్? మద్దతుదారుల మధ్య స్వల్ప వాగ్వాదం తలెత్తింది. వెంటనే పోలీసులు జోక్యం చేసుకుని పరిస్థితిని చక్కదిద్దారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి స్వగ్రామం చెర్లపాలెంలో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి మహేందర్? విజయం సాధించారు.

**నాయకుల మధ్య వాగ్వాదం**

పరకాల ఎంపీడీవోపై హనుమకొండ కలెక్టర్ స్నేహశబరీష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌంటింగ్ కోసం ఉపయోగించే పెట్టెలకు గుర్తింపు స్టిక్కర్లు అంటించడంలో ఆలస్యం చేయడంపై ఆమెను నిలదీశారు. పరకాల మండలం నాగారంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి, బీఆర్?ఎస్? మాజీ ఎంపీపీ మధుసూదన్ రెడ్డికి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది.





**అత్తపై కోడలు విజయం**

పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం ఘన్‌శ్యాందాస్ నగర్‌లో అత్తపై కోడలు విజయం సాధించారు. అత్త నరసమ్మపై కోడలు రమ 18 ఓట్ల మెజార్టీతో విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నారు. అంతర్గాం మండలం బ్రాహ్మణపల్లి సర్పంచ్‌గా కాంగ్రెస్ మద్దతుదారు విమల 12 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. కరీంనగర్ జిల్లా అంబాల్‌పూర్‌లో ఒక్క ఓటుతో సర్పంచ్ అభ్యర్థి వెంకటేశ్ (కాంగ్రెస్) గెలుపొందారు. వేగుర్ల ఎల్లయ్యపై ఒక్క ఓటు తేడాతో విజయం సాధించారు.

**ఎమ్మెల్యేల సొంతూళ్లలో వ్యతిరేకం**

దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి సొంతూర్లో బీఆర్ఎస్ మద్దతుదారు విజయం సాధించింది. ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి సొంతూరు దమగ్నాపూర్‌లో కృష్ణయ్య శెట్టి(బీఆర్ఎస్) గెలిచారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి తన స్వగ్రామం మహబూబాబాద్? జిల్లా తొర్రూర్? మండలం చెర్లపాలెంలో కాంగ్రెస్ రెబల్ విజయం సాధించారు. చెర్లపాలెంలో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా పోటీచేసిన మహేందర్ గెలిచారు.

**ఒక్క ఓటుతో గెలుపు**

నల్గొండ జిల్లా వేములపల్లి మండలం మంగాపురం సర్పంచ్‌గా పోటీ చేసిన ఉపేంద్రమ్మ డ్రాలో తన అదృష్టాన్ని పరీక్షించుకోగా గెలిచారు. దామరచర్ల మండలం గణేష్‌పాడులో ఒక్క ఓటుతో కాంగ్రెస్ మద్దతుదారుపై రమేశ్‌నాయక్ (బీఆర్ఎస్) గెలిచారు. నల్గొండ జిల్లాలో ఇసుకబావిగూడెం సర్పంచ్?గా ఒక్క ఓటుతో కాంగ్రెస్ మద్దతుదారు కల్లూరి అనిత గెలిచారు.

**చనిపోయినా గెలిచింది**

రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం మాసానిగూడ పంచాయతీ ఎన్నికల ఫలితాల్లో ఊహించని పరిణామం చోటు చేసుకుంది. 8వ వార్డు సభ్యురాలిగా పోటీ చేసిన పల్లె లత (42) ఈనెల 7వ తేదీన అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో మృతి చెందారు. ఆదివారం జరిగిన పోలింగ్‌లో ప్రత్యర్థి పల్లె అనితపై లత 30 ఓట్ల ఆధిక్యంతో గెలుపు సాధించారు. 7వ తేదీ సాయంత్రం ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న సమయంలో ఛాతిలో నొప్పి రావడంతో ఆమెను ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆమె మృతిచెందినట్టు డాక్టర్లు ధ్రువీకరించారు. 8వ వార్డుకు తిరిగి నోటిఫికేషన్ నిర్వహించి ఎన్నిక నిర్వహిస్తామని శంకర్?పల్లి ఎంపీడీఓ వెంకయ్య తెలిపారు. చేవెళ్ల మండలం గుండాలలో ఒక్క ఓటుతో సర్పంచ్‌గా బుచ్చిరెడ్డి(కాంగ్రెస్) గెలిచారు. బీఆర్ఎస్ మద్దతుదారు కాంత్‌రెడ్డిపై ఒక్క ఓటుతో విజయం సాధించారు.

**తెలుగుదేశానికి విజయం**

ఖమ్మం జిల్లా కామేపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్‌గా టీడీపీ మద్దతుదారు అజ్మీరాహరి గెలుపొందారు. కామేపల్లి కామేపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్? అభ్యర్థిగా అజ్మీరా హరిని తెలుగుదేశం పార్టీ బలపరిచింది. మహబూబ్‌నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలం గూడూరు ఎన్నిక ఫలితాన్ని అధికారులు నిలిపివేశారు. రీకౌంటింగ్ చేసినా ఇద్దరు అభ్యర్థులకు సమాన ఓట్లు రావడంతో ఫలితం ఆగిపోయింది. నాగర్‌కర్నూల్ జిల్లాలో వెంకయ్యపల్లి సర్పంచ్ ఫలితం టాస్ ద్వారా తేలింది. టాస్ ద్వారా కాంగ్రెస్ మద్దతుదారు వెంకటలక్ష్మిని అదృష్టం వరించింది. ఇందు(బీఆర్ఎస్), వెంకటలక్ష్మికి సమాన ఓట్లు రావడంతో ఆర్వో టాస్ వేసి ఫలితాన్ని తేల్చారు.

## అక్రమంగా గెలవాలని బీజేపీ చూస్తోంది

- సీఎం రేవంత్ రెడ్డి
- మహా ర్యాలీ-ధర్నాలోఎం రేవంత్ రెడ్డి

**టి మీడియా ,డిసెంబర్ 13,ఢిల్లీ బ్యూరో :**



రాజ్యాంగాన్ని రద్దు చేయాలని బీజేపీ చూస్తోందని, కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 'ఓట్ చోర్-గద్దీ ఛోడ్' పేరుతో దిల్లీలోని రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ పార్టీ మహా ధర్నా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్ర నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు పలువురు ముఖ్య నేతలు హాజరయ్యారు. తెలంగాణ నుంచి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్? రెడ్డి ప్రసంగించారు. 240 సీట్లకు పరిమితం చేశారు : 'మహాత్మా గాంధీ, అంబేడ్కర్ రాజ్యాంగ రచన టైంలో రాజ్యాంగ సభలో దళితులు, ఆదివాసీలు, మైనార్టీలు, పేదలకు ఓటు హక్కు విషయమై చర్చిస్తున్నప్పుడు ఆరెస్సెస్ సిద్ధాంతకర్త ఎం.ఎస్ గోల్వాల్కర్ తదితరులు వారికి ఓటు హక్కు ఇవ్వొద్దన్నారని తెలిపారు. కానీ గాంధీ, అంబేడ్కర్ వారికి ఓటు హక్కు కల్పించినందున ఈ దేశంలో ప్రభుత్వం ఏర్పాటులో వాళ్లు కూడా భాగస్వాములవుతున్నారని అన్నారు. ఆర్ఎస్ఎస్, గోల్వాల్కర్ భావజాలంతో ఉన్న నరేంద్ర మోదీ, అమిత్ షా కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత వారి భావజాలాన్ని అమలు చేసేందుకు 400 సీట్లు కావాలని కోరుకున్నారని, బీజేపీకి 400 సీట్లు ఇస్తే రాజ్యాంగాన్ని మారుస్తారని, రిజర్వేషన్లు ఎత్తివేస్తారని రాహుల్ గాంధీ చెప్పడంతోనే దేశ ప్రజలు ఆ పార్టీని 240 సీట్లకు పరిమితం చేశారని పేర్కొన్నారు.

రాహుల్ గాంధీ చేసే పోరాటంలో తెలంగాణ సిద్ధంగా ఉంది. అలా చేయబట్టే ఇవాళ రాజ్యాంగం రిజర్వేషన్లు ఉన్నాయని, అందుకే ఇప్పుడు ఎస్ఐఆర్ పేరుతో ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. నాడు పేదలు, ఆదివాసీలు, దళితులు, మైనారిటీల కోసం గాంధీ, అంబేడ్కర్ నిలబడినట్లే, ఇప్పుడు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే నిలుస్తున్నారని కొనియాడారు. మనం వారికి అండగా నిలవాలని కోరారు. ఎస్ఐఆర్ పేరుతో తొలుత ఓటరు కార్డు తొలగిస్తారని, తర్వాత ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్ రద్దు చేస్తారని ఆరోపించారు. ఆ తర్వాత మనకు ఉన్న హక్కులన్నీ గుంజుకుంటారని తెలిపారు. ఈ సమస్య ఎన్నికలదో, కాంగ్రెస్ పార్టీదో కాదని, దేశ సమస్య అని, ఈ సమస్యకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ చేసే పోరాటంలో కలిసి సాగేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని ప్రకటించారు. దేశ ప్రజలంతా కలిసి రావాలని కోరుతున్నానని తెలిపారు.

# జోకిన్ ఇండియా

## లక్షల ఉద్యోగాలు గాయబ్

- 11 ఏండ్లలో' సాధించింది సున్నా
- ఐదేండ్లలో 2 లక్షల కంపెనీలకు తాళం

**టి మీడియా, డిసెంబర్ 14, ఢిల్లీ బ్యూరో:**




మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలన్నీ 'పేరు గొప్ప .. ఫలితం దిబ్బ' అన్న చందంగా మారాయి. ఈ జాబితాలో 'మేకిన్ ఇండియా స్కీమ్ కూడా చేరింది. పథకం ప్రారంభించి 11 ఏండ్లు దాటినప్పటికీ, దీని ఫలాలు ఇప్పటికీ దక్కలేదని పారిశ్రామికవేత్తలు చెప్తున్నారు. దేశీయ కంపెనీలను, ఉత్పత్తులను ప్రోత్సహించడానికి తెచ్చిన ఈ పథకం లక్ష్యాన్ని చేరకపోగా.. ఉన్న పరిశ్రమలకూ తాళాలు వేసే పరిస్థితి నెలకొన్నట్టు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. గడిచిన ఐదేండ్లలో 2 లక్షల కంపెనీలు మూతబడటమే దీనికి రుజువు అంటూ గణాంకాలను ఉదహరిస్తున్నారు. మొత్తంగా బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన మేకిన్ ఇండియా స్కీమ్.. జోకిన్ ఇండియాగా మారినట్టు ధ్వజమెత్తుతున్నారు. ఈ పథకం ద్వారా సాధించింది గుండు సున్నా అంటూ ఎద్దేవా చేస్తున్నారు.

**లక్ష్యాలు ఘనం.. చేసింది శూన్యం**

ఆరంభ శూరత్వంలో ప్రధాని నరేంద్రమోదీ అగ్రగణ్యులు. 2014లో అధికారంలోకి వచ్చింది మొదలు.. కుప్పలు తెప్పలుగా ఆర్భాటపు ప్రకటనలు, స్కీమ్‌లను ప్రవేశపెట్టారు. అయితే, ఇందులో ఏ ఒక్కటీ విజయం సాధించిన దాఖలాలు లేవు. ఉదాహరణకు.. 2014, సెప్టెంబర్ 25న 'మేకిన్ ఇండియా' పేరిట బీజేపీ సర్కారు పెద్దయెత్తున ప్రచారానికి తెర తీసింది. తయారీ రంగంలో ఏటా 12-14 శాతం వృద్ధిరేటు నమోదు, 2022 నాటికి జీడీపీలో తయారీ రంగం వాటాను 25 శాతానికి పెంచడం, 2022 నాటికి తయారీ రంగంలో 10 కోట్ల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా 'మేకిన్ ఇండియా' స్కీమ్‌ను కేంద్రం ఆర్భాటంగా తీసుకొచ్చింది. అయితే, క్షేత్రస్థాయిలో ఇవేమీ జరుగలేదు.

2013-14 నుంచి ఇప్పటి వరకూ తయారీ రంగంలో వృద్ధి రేటు 5.9 శాతం కూడా దాటలేదు. జీడీపీలో తయారీ రంగం వాటా 16.4 శాతానికే పరిమితమైంది. తయారీ రంగంలో ఉద్యోగాలు 2011-12లో 12.6 శాతంగా ఉంటే, ప్రస్తుతం 10 శాతం కంటే తక్కువకు పడిపోయాయి. ముఖ్యంగా 2016-21 మధ్య ఉద్యోగాలు సగానికి తగ్గిపోయాయి. ఈ గణాంకాలను విశ్లేషిస్తే, మేకిన్ ఇండియా అట్టర్ ఫ్లాప్ అయినట్టు అర్థమవుతున్నది. గడిచిన ఐదేండ్లలో సుమారు 2 లక్షల కంపెనీలకు తాళం పడినట్టు ఇటీవల కేంద్రమే పార్లమెంట్‌కు స్వయంగా వెల్లడించింది. దేశంలో ఇప్పటికిప్పుడు అర్హతకు తగిన ఉద్యో గం కావాల్సినవారు 22 కోట్లమంది ఉన్నట్టు స్వచ్ఛంద సంస్థల నివేదికలు తేల్చి చెప్పాయి.

**ఎగుమతులు నేల చూపులు**

'అచ్చేదిన్' తీసుకొస్తామంటూ పదకొండేండ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ.. తన అనాలోచిత నిర్ణయాలతో అన్ని రంగాలనూ అస్తవ్యస్తం చేసింది. రూపాయి పతనం చారిత్రాత్మక కనిష్ఠ స్థాయికి చేరుకోగా, ఇప్పుడు ఎగుమతుల్లోనూ దేశం అట్టడుగునకు దిగజారింది. స్వాతంత్ర్య కాలం నాటికి అంతర్జాతీయ ఎగుమతుల్లో దేశీయ వాటా 2.2 శాతంగా ఉండగా, ప్రస్తుతం అంతకన్నా తక్కువ 1.5 శాతం నమోదైంది. ఎగుమతుల విలువ పెరిగితే.. అంతర్జాతీయంగా ఆ దేశానికి పరపతి పెరుగుతుంది. దేశీయంగా కంపెనీల సంఖ్య పెరిగి ఉద్యోగావకాశాలు మెరుగుపడతాయి. అయితే, ప్రధాని మోదీ పగ్గాలు చేపట్టినప్పటి నుంచి అంతర్జాతీయంగా వివిధ అంశాల్లో దేశ పరపతి పడిపోతూనే ఉన్నది. కేంద్రంలోని బీజేపీ సర్కారు అనాలోచిత నిర్ణయాలతో

మిగతా 3లో..

## ప్రధాని మోదీతో మాట్లాడాలనుకుంటున్నారా

### 2026 జనవరి 11 వరకే గడువు

**టి మీడియా, డిసెంబర్ 14,హైదరాబాద్ బ్యూరో:**

విద్యార్థులూ ఆరో తరగతి నుంచి పన్నెండో తరగతి వరకు చదివేవారు మీలో ఉన్నారా? ఉపాధ్యాయులూ వారికి బోధించేవారిలో మీరూ ఒకరా? ఆయా తరగతులు చదువుతున్న పిల్లల తల్లిదండ్రుల్లో మీరున్నారా? అయితే మీకోసం మంచి అవకాశం ఎదురుచూస్తోంది.

**నమోదు ప్రక్రియ**

ప్రధాని నరేంద్రమోదీతో నేరుగా మాట్లాడాలనుకునే ఆసక్తి ఉంటే ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసుకోండి. సంబంధిత వివరాలను ప్రధానమంత్రి 'పరీక్షా పే చర్చ' యాప్‌లో వివరాలు ఇవ్వాల్సిందిగా విద్యా శాఖ అధికారులు ప్రకటించారు. వార్షిక పరీక్షల కంటే ముందు విద్యార్థుల్లో భయం, మానసిక ఒత్తిడి, ఆందోళన ఉండడం సహజమే. అయితే వీటిని అధిగమించేందుకు ప్రధాని మోదీ 3 ఏళ్ల నుంచి పరీక్షలకు ముందు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అందులో మీరూ పాల్గొనవచ్చు. అందుకు ముందుగా ఏం చేయాలంటే డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. ఇన్నోవేట్‌ఇండియా. మై జీవోవి. ఇన్ (www.innovateindia.mygov.in) వెబ్‌సైట్‌లో పార్టిసిపేట్ అనే బటన్‌పై క్లిక్‌చేసి విద్యార్థి, టీచర్, తల్లిదండ్రుల్లో



ఎవరైతే దరఖాస్తు చేసుకుంటున్నారో వారికి చెందిన ఆప్షన్ ఎంచుకోవాలి. చరవాణి లేదా ఈ మెయిల్‌తో లాగిన్ అయి వివరాలను అందులో నమోదు చేసుకోవాలి. 2026వ సంవత్సరం జనవరి 11వ తేదీ లోపు రిజిస్ట్రేషన్?ను చేసుకోవాల్సి ఉంటుంది. వివరాలు నమోదు చేసుకున్న అనంతరం తెరపై కనిపించే చిన్న మల్టిపుల్ ఛాయిస్ (బహుళైచ్ఛిక ప్రశ్నలు)లో ఒక దానికి సరైన సమాధానాన్ని ఎంచుకోవాలి. ప్రతిభ ఆధారంగా ప్రధానమంత్రితో మాట్లాడే అవకాశం కల్పిస్తారు. విజేతలకు ఎగ్జామ్ వారియర్స్ కిట్లను బహుమతిగా అందజేస్తారు. కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ ప్రశంసాపత్రాలను సైతం ఇస్తారు.

గతంలో..ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా ఉండి పరీక్షలకు సిద్ధం కావాలని ప్రధాని నరేంద్ర మోదీ విద్యార్థులకు ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువుపై సరిగా దృష్టి పెట్టగలుగుతారని చెప్పారు. ఈ ఏడాది దిల్లీలోని సుందర్ నర్సరీలో ప్రధాని మోదీ "పరీక్షా పే చర్చ" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులకు సవాళ్లను ఎదుర్కోవడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని సలహాలు ఇచ్చారు. అలాగే పరీక్షలపై విద్యార్థుల అభిప్రాయాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ప్రధానితో ఒంగోలు విద్యార్థిని మాటామంతీ: ప్రధానమంత్రి నరేంద్రమోదీ నిర్వహించిన 'పరీక్షా పే చర్చ'లో ఒంగోలు పీవీఆర్ మున్సిపల్ బాలికోన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థిని నగరికంటి సాయి సహస్ర పాల్గొన్నారు. దిల్లీలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆమె ప్రధానితో ముచ్చటించారు. చర్చలో భాగంగా ప్రకృతి, పచ్చదనానికి సంబంధించి ప్రధానిని ఆమె ప్రశ్నించారు. మోదీ స్పందిస్తూ ప్రకృతిలో మొక్క తల్లితో సమానమన్నారు. మొక్కలు నాటి సంరక్షించుకోవడం అంటే తల్లిని గౌరవించుకోవడమేనని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'ఏక్ పేడ్ మాకే నామ్' కార్యక్రమం గురించి క్లుప్తంగా వివరించారు. విద్యార్థినితో పాటు పాఠశాల నుంచి ఒక ఉపాధ్యాయురాలు సైతం సహాయకురాలిగా దిల్లీ వెళ్లారు.

## రైల్వే స్టేషన్‌లో పార్కింగ్ పేరుతో దోపిడీ

- చుక్కలు చూపిస్తున్న పార్కింగ్ ఫీజులు

**టి మీడియా ,డిసెంబర్ 13,విజయవాడ :**





రైల్వే స్టేషన్‌లో పార్కింగ్ ఫీజులు, ప్రయాణికులకు చుక్కలు చూపిస్తున్నాయి. రోజుకు 2లక్షలమంది రాకపోకలు సాగించే అతి పెద్ద రైల్వే స్టేషన్‌లో టూ వీలర్లు, ఫోర్ వీలర్లు పార్కింగ్ చేయాలంటే వాహనదారులు భయపడే పరిస్థితులు ఏర్పడ్డాయి. రైల్లో ఊరు వెళ్లి వచ్చే చార్జీల కంటే, పార్కింగ్ చార్జీలు ఎక్కువైపోవడంతో జనం బెంబేలెత్తిపోతున్నారు. ప్రీమియం పార్కింగ్ పేరుతో గంటగంటకు చార్జీల బాదుడు పెరిగిపోతోంది. ఉద్యోగం కోసం డైలీ వేరే ప్రాంతాలకు వెళ్లేవాళ్లకు, ఈ పార్కింగ్ చార్జీల భారం తడిసి మోపెడవుతోంది. రైల్వే అధికారులు యూనిక్ పాలసీ ప్రకారం టెండర్లు పిలుస్తున్నామని చెబుతున్నారు. కానీ వాహనాలు పార్కింగ్ చేసే ప్రయాణికుల జేబులకు మాత్రం భారీగా చిల్లు పడుతోంది. అసలు విజయవాడ రైల్వే స్టేషన్‌లో పార్కింగ్ చార్జీల డీటెయిల్స్ ఇప్పుడు తెలుసుకుందాం. టూ వీలర్‌కు గంటకు రూ. 12 చార్జీ వసూలు చేస్తున్నారు. 12 గంటలకు 144 రూపాయల పార్కింగ్ ఫీజు తీసుకుంటున్నారు. 24 గంటలకు 288 రూపాయల

మిగతా 3లో..

# నల్లమల సాగర్‌కు అనుమతులు వద్దు

- పోలవరం పేరు మార్చి తెరపైకి
- కేంద్రానికి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లేఖ



**హైదరాబాద్, డిసెంబర్4, హైదరాబాద్ బ్యూరో:**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రాతిపాదిస్తున్న నల్లమల సాగర్ ప్రాజెక్టు, ఆల్మట్టి డ్యామ్ కోసం కర్ణాటక ప్రభుత్వం చేపడుతున్న భూ సేకరణకు అనుమతులు నిరాకరించాలని కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి కాంతారావును రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కోరారు. కృష్ణా, గోదావరి నదుల నుంచి నీటి కేటాయింపులు, తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు కోరుతూ ఆయనకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లేఖ రాశారు. గోదావరి నీటిని తరలించేందు కు ఏపీ ప్రభుత్వం కొత్తగా నల్లమల సాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి సిద్ధమవుతోందని, ఇది బచావత్ ట్రైబ్యునల్ తీర్పుకు విరుద్ధంగా ఉందని మంత్రి తన లేఖలో పేర్కొన్నారు. గతంలో పోలవరం ప్రాజెక్టును ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించగా, ప్రీ ఫీజిబిలిటి నివేదికను కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ తిరస్కరించినట్లు గుర్తు చేశారు. ఆ ప్రాజెక్టు స్థానంలోనే తాజాగా నల్లమల సాగర్ నిర్మాణానికి డీపీఆర్ తయారీకి ఏపీ ప్రభుత్వం టెండర్ నోటీసు విడుదల చేసిందని మంత్రి పేర్కొన్నారు. గోదావరి నదీ జలాల ట్రైబ్యునల్ తీర్పులో ' వరద జాలులు లేదా మిగులు జలాలు ' అనే పదం గురించి ప్రస్తావించలేదన్నారు. అంతర్రాష్ట్ర నదీపై ఏదైనా ప్రాజెక్టులు నిర్మించాలంటే మిగతా రాష్ట్రాల సమ్మతి కూడా ఉండాలన్నారు. మహారాష్ట్రలోని విదర్భ, మరత్వాడ ప్రాంతాల్లో కరువు పీడిత ప్రాంతాలు ఎక్కువగా ఉన్నాయని, ఆ ప్రాంతాలకు గోదావరి వరద జాలాలను మహారాష్ట్ర ప్రభుత్వం మళ్లించుకుంటుందన్నారు. వరద ఆధారిత ప్రాజెక్టుల అంచనాలను పరిగణలోకి తీసుకోవడానికి సీడబ్ల్యూసీ లేదా జలశక్తి మంత్రిత్వ శాఖకు వద్ద ఉన్న మార్గదర్శకాలను మహారాష్ట్రకు తెలియజేయాలని కోరారు. కర్ణాటక ప్రభుత్వం కూడా గోదావరి నీటికి బదులుగా 112 టీఎంసీల కృష్ణానదీ నీటిని మళ్లించుకోవాలని చూస్తోందని మంత్రి తెలిపారు. మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలు చేసిన ప్రతిపాదనలతో తెలంగాణ రాష్ట్రానికి నష్టం జరుగుతుందన్నారు. కృష్ణా, గోదావరి బేసిన్ల నుంచి ఎగువ రాష్ట్రా లు అదనపు జలాలను తీసుకుంటే తెలంగాణకు అన్యాయం జరుగుతుందన్నారు. ఇప్పటి కే వీటన్నింటిపైన తెలంగాణ ప్రభుత్వం నిర్దిష్టమైన ఆధారాలతో అభ్యంతరం వ్యక్తం చేసిం దని మంత్రి ఉత్తమ్ గుర్తు చేశారు.

**ఆల్మట్టి ఎత్తుకు అనుమతులు ఇవ్వొద్దు**
కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి డ్యామ్‌ను 524.256 మీటర్ల ఎత్తుకు పెంచేందుకు భూ సేకరణ కోసం రూ. 70 వేల కోట్లు కేటాయించి ముందుకు సాగుతోందని తెలిపారు. సుప్రీంకోర్టు స్టే ఆర్డర్ అమలులో ఉందనే విషయం గమనించాలని, ఆల్మట్టి ఎత్తును పెంచకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అల్మట్టి ఎత్తు పెంచితే తెలంగాణలో ప్రాజెక్టులకు కృష్ణా నదీ జలాలలో తీవ్రమైన ముప్పు వాటిల్లుతుందని తెలిపారు.

**తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు, నిధులు ఇవ్వండి**
2026- 2031 సంవత్సరాలకు గాను తెలంగాణలోని పలు ప్రాజెక్టులకు పీఎంకేఎస్‌వై, ఏఐబీపీ కింద ఆమోదించాలని కోరారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే రాష్ట్రంలోని కరువు పీడిత ప్రాంతాలు, గిరిజన ప్రాంతాలను ఎక్కువగా ప్రయోజనం కలుగుతుందన్నారు. కృష్ణా ట్రైబ్యునల్-2 విచారణ త్వరగా పూర్తి చేసి ఈ ప్రాజెక్టులకు అనుమతులివ్వాలని కోరారు. పాలమూరు- రంగారెడ్డి తొలిదశ, సమ్మక్క సారక్క ప్రాజెక్టుల డీపీఆర్‌లు ఇప్పటికే కేంద్ర జల సంఘానికి అందించామని మంత్రి తెలిపారు. ఈ రెండు ప్రాజెక్టులకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని కోరారు. మంత్రి రాసిన లేఖను రాష్ట్ర నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా జలశక్తి కార్యదర్శికి అందజేశారు. వీటితో పాటు 7460 మెగావాట్లకు సంబంధించి 5 గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులను రూ. 45,650 కోట్ల వ్యవయంతో ప్రయివేట్ కంపెనీలు నిర్మించేందుకు ప్రాతిపాదనలు చేసినట్లు చెప్పారు.

**నిధులు కేటాయించండి..**
డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల సుజల స్రవంతి ప్రాజెక్టు, నారాయణ్‌పేట్- కొడంగల్ లిఫ్ట్ లిఫ్ట్ ఇరిగేషన పథకం, ఇంటిగ్రేటెడ్ సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్, సీతమ్మసాగర్ బహుళార్ధసాధక ప్రాజెక్టు, పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇ రిగేషన్ పథకం, ముక్తేశ్వర (చిన్న కాళేశ్వరం) లిఫ్ట్ ఇరిగేషన్ పథకం, మోడికుం ట వాగు ప్రాజెక్టు, చనాక- కొరాట (డిస్ట్రిబ్యూటర్ సిస్టమ్) తదితర ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలని కోరారు.




# కాలువలో పడిన కారు

- ఉపాధ్యాయ దంపతులు మృతి

**టి మీడియా, డిసెంబర్ 14,చండీగఢ్:**
దట్టమైన పొగమంచు కారణంగా కాలువలో కారు పడింది. అందులో ప్రయాణించిన ఉపాధ్యాయులైన దంపతులు మరణించారు. టీచర్ అయిన మహిళ ఎన్నికల విధుల కోసం వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. పంజాబ్‌లోని మోగా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. మాన్సా జిల్లాకు చెందిన జస్ కరణ్ సింగ్ ఇంగ్లీష్ టీచర్. ఆయనతో పాటు భార్య కమల్‌జీత్ కౌర్ కూడా మోగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు. కాగా, జిల్లా పరిషత్ ఎన్నికల కోసం సంగత్‌పురా గ్రామంలోని పోలింగ్ బూత్‌లో ఎన్నికల విధులకు భార్య కమల్‌జీత్ కౌర్‌ను జస్ కరణ్ సింగ్ కారులో తీసుకెళ్తున్నాడు. ఆదివారం తెల్లవారుజామున దట్టమైన పొగమంచు కారణంగా వారి కారు అదుపుతప్పింది. రోడ్డు పక్కనున్న కాలువలోకి అది దూసుకెళ్లింది. కాలువలో బోల్తా పడిన కారులో చిక్కుకున్న టీచర్ దంపతులు ఈ ప్రమాదంలో మరణించారు. మరోవైపు ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. కాలువలో పడిన కారు నుంచి ఉపాధ్యాయ దంపతుల మృతదేహాలను బయటకు తీశారు. పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బీచ్‌లో పర్యాటకులపై కాల్పులు

- 10 మంది దుర్మరణం



**టి మీడియా, డిసెంబర్ 14, సిడ్నీ:**
ఆస్ట్రేలియాలో ఘోరం జరిగింది. పర్యాటకులే లక్ష్యంగా ఇద్దరు దుండగులు కాల్పులకు తెగబడ్డారు. ఈ కాల్పుల్లో 10 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. పలువురు గాయపడ్డారు. వెంటనే స్పందించిన పోలీసులు దుండగులపై కాల్పులు జరపడంతో ఒకడు హతమయ్యాడు. మరో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. సిడ్నీ నగరం లోని ప్రముఖ పర్యాటక ప్రదేశమైన బాండీ బీచ్ లో ఆదివారం సాయంత్రం 6.30 గంటలకు (అక్కడి కాలమానం ప్రకారం) ఈ కాల్పులు జరిగాయి. ఆదివారం సాయంత్రం పర్యాటకులంతా ఉల్లాసంగా గడుపుతున్న సమయంలో బీచ్‌లోకి ఇద్దరు సాయుధులు ప్రవేశించారు. పర్యాటకులే లక్ష్యంగా ఒక్కసారిగా కాల్పులకు పాల్పడ్డారు. దాంతో వందల మంది పర్యాటకులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పరుగులు తీశారు. పది మంది తూటాలు తగిలి ప్రాణాలు విడిచారు. నల్లటి ముసుగులు ధరించిన ఇద్దరు వ్యక్తులు షాట్‌గన్స్‌తో సర్ఫ్ క్లబ్ పక్కనే ఉన్న పాదచారుల వంతెనపైకి చేరుకొని కాల్పులు జరిపారని ప్రత్యక్ష సాక్షుల చెబుతున్నారు. బాండీ బీచ్‌లో జరుగుతున్న ఒక ఈవెంట్‌ను లక్ష్యంగా చేసుకొని దుండగులు దాడి చేశారు. కాల్పుల్లో 10 మంది మృతి చెందినట్లు ఆస్ట్రేలియా పత్రికలు పేర్కొన్నాయి. వెంటనే రంగంలోకి దిగిన భద్రతా దళాలు దుండగులపై కాల్పులు జరపగా ఒకడు మరణించినట్లు తెలిపాయి. మరొకడిని అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించాయి. కాల్పుల్లో గాయపడిన వారిని కాపాడేందుకు హెలికాప్టర్లు, 30 అంబులెన్స్‌లు ఘటనా స్థలానికి చేరుకొన్నాయని చెప్పారు.

# పోలింగ్ సరళిని కలెక్టర్ కోయ శ్రీ హర్ష పరిశీలన



**టీ మీడియా, డిసెంబర్ 14, పెద్దపల్లి:**
గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని, పెద్దపల్లి జిల్లాలో రెండవ విడత 84.15 శాతం పోలింగ్ నమోదైందని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. ఆదివారం జరిగిన పంచాయతీ ఎన్నికల రెండో విడత పోలింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్,క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ధర్మారం మండలంలోని జడ్పీ. హెచ్.ఎస్. దొంగతుర్తి, జడ్పీ. హెచ్.ఎస్. మేడారం, వ్యవసాయ మార్కెట్ యార్డ్ ధర్మారం, జడ్పీ. హెచ్.ఎస్. ధర్మారం, పాలకుర్తి మండలంలోని జడ్పీ. హెచ్.ఎస్. కుక్కల గూడూరు, జడ్పీ. హెచ్.ఎస్. ఈసాల తక్కలపల్లి, జడ్.పి. హెచ్.ఎస్ పాలకుర్తి, జడ్.పి. హెచ్.ఎస్ బసంత్ నగర్ లోనిపోలింగ్ కేంద్రాలను , అంతర్గాం మండలంలోని ఎం.పీ.డీ.వో. కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఎన్నికల ఆన్లైన్ ప్రక్రియ ను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మధ్యాహ్నం 1 గంట వరకు పెద్దపల్లి జిల్లాలో రెండవ విడత ఎన్నికలు జరుగుతున్న 4 మండలాల పరిధిలో 84.15శాతం వరకు పోలింగ్ నమోదైందని, 94 వేల 807 మంది ఓటర్లు తమ ఓటు హక్కు పంచాయతీ ఎన్నికల్లో వినియో గించుకున్నారని కలెక్టర్ తెలిపారు. రిసెప్షన్ కౌంటర్ లో ఎక్కువ కౌంటర్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఎంపీడీవో లకు సూచించారు. ఎన్నికల రిపోర్టింగ్ సకాలంలో అందించాలని, వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, ఎన్నికలో ప్రతి అంశం పారదర్శకంగా జరగాలని, ఎన్నికల సిబ్బందికి భోజన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. కౌంటింగ్ ప్రక్రియలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట జడ్పీ సీఈవో నరేందర్, పెద్దపల్లి ఆర్డిఓ బి.గంగయ్య, తాహసిల్దార్లు శ్రీనివాస్, సునీత, ఎంపీడీవోలు ప్రవీణ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బస్సును సీజ్ చేసిన పోలీసులు




**టీ మీడియా ,డిసెంబర్14,చింతూరు:**
పరిమితికి మించి బస్సులో ప్రయాణికులను ఎక్కించుకొని రవాణా చేస్తున్న బస్ ను చింతూరు ఎస్సై రమేష్ శనివారం రాత్రి సీజ్ చేశారు. వివరాల్లోకి వెళితే ఒడిశా రాష్ట్రం నుండి కుంట మీదుగా ఆంధ్రప్రదేశ్ లోని చట్టి జంక్షన్ నుండి విజయవాడ వెళుతుండగా చట్టి వద్ద ఎస్సై తనిఖీలు నిర్వహించారు. సంగీత ట్రావెల్స్ కు చెందిన బస్సులో 110 మంది ప్రయాణికులు ప్రయాణించటం గమనించి బస్సును సీజ్ చేశారు. నిబంధనల ప్రకారం 35 మంది బస్సులో ప్రయాణం చేయాల్సి ఉంది. అయితే ఈ బస్సులో సుమారు మైనర్లు, మేజర్లు, చంటి పిల్లలతో సహాసుమారు 110 మంది ప్రయాణిస్తున్నారు. ఇది గమనించిన ఎస్సై బస్సును సీజ్ చేశారు. అలాగే బస్సు(సిజి 19 యఫ్ 3366) లో డ్రైవర్లు ఇద్దరు ఉండాల్సి ఉండగా ఒక డ్రైవర్ డ్రైవ్ చేస్తున్నారు. ఇటీవల ట్రావెల్ బస్సులు ప్రమాదాలకు గురి కావటం జరుగుతుందని, అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలు కఠిన తరం చేసిందని తెలిపారు. గురువారం రాత్రి కూడా మారేడు మిల్లి ఘాట్ రోడ్లో ట్రావెల్ బస్సు బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో 9 మంది మృతి చెందారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా మారేడుమిల్లి ఘాట్ రోడ్ లో శనివారం నుండి రాత్రి పది నుండి ఉదయం 6 గంటల వరకు రాకపోకలు నిషేధించినట్లు చింతూరు సిఐ గోపాలకృష్ణ విలేకరులకు తెలిపారు. సంగీత ట్రావెల్ బస్సుపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ఆరోగ్య భారతి ఆధ్వర్యంలో విద్యార్థులకు శిక్షణ




**టీ మీడియా , డిసెంబర్14 ,చింతూరు:**
చింతూరు లోని కస్తూరిబా విద్యాలయంలో 9 10 వ తరగతి విద్యార్థినులకు సిపిఆర్ పై శిక్షణ ఇచ్చారు. వ్యక్తి ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంది. తద్వారా గ్రామం,రాష్ట్రం, దేశం మొత్తం కూడా ఆరోగ్యంగా ఉంటుందనే లక్ష్యంతో దేశవ్యాప్తంగా పనిచేయుచున్నటువంటి సంస్థ ఆరోగ్య భారతి ఆధ్వర్యంలో విద్యార్థినులకు ప్రథమ చికిత్స,హెల్తీ లైఫ్ స్టైల్(ఆరోగ్య జీవన విధానం) కార్డియాక్ అరెస్టు జరిగినప్పుడు చేయవలసిన అత్యవసర చికిత్స సిపిర్ లపై శిక్షణ కార్యక్రమం చేపట్టారు. తర్వాత 10 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు వివిధ గ్రామాల నుండి వచ్చిన 30 మంది అభ్యర్థులకు ప్రథమ చికిత్స,గృహ వైద్యం,హెల్దీ లైఫ్ స్టైల్, సిపిర్ లపై శిక్షణ నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యభారతి,ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షులు డాక్టర్ పి శ్రీనివాసరావు. జిఎస్ఎల్ మెడికల్ కాలేజ్ (రాజమండ్రి) డాక్టర్ ఏవి యల్ నారాయణ ,కార్యదర్శిఆరోగ్యభారతి(ఆంధ్ర ప్రదేశ్) దీనదయాల్ హాస్పిటల్ (నాగాయలంక ) పాల్గొని అభ్యర్థులకు ఆరోగ్య విషయాలపై అవగాహన కార్యక్రమం కల్పించారు. ఈ కార్యక్రమంలో చింతూరు సేవాభారతి వైద్యులు గంగాధర ప్రసాద్ పాల్గొన్నారు.

## కోడలిని గొంతు నులిమి చంపిన అత్తింటి వారు



**టి మీడియా, డిసెంబర్ 14, మహబూబాబాద్ :**
మహబూబాబాద్ జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. ఓ మహిళను గొంతు నులిమి చంపడం స్థానికంగా కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే%ॐ%మహబూబాబాద్ మండలం కొమ్ముగూడెం గ్రామంలో అత్త, మామ, భర్త, మరిది నలుగురు కలిసి కోడలి(స్వప్న ) గొంతు పిసికి చంపేసిన సంఘటన గ్రామంలో చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న పోలీజులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. మృతురాలికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. స్వప్ప మృతితో పిల్లలు, కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. కాగా, మృతురాలి అత్తింటి వారు పారిపోయారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పోలింగ్ రోజే సర్పంచ్ అభ్యర్థి మృతి





**టి మీడియా, డిసెంబర్ 14, నేలకొండపల్లి :**
రాష్ట్ర వ్యాప్తంగా రెండో దశ గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ కొనసాగుతున్నది. ఉదయం 9 గంటల వరకు 22.54 శాతం పోలింగ్ నమోదయింది. అయితే ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం అనాసాగర్‌లో విషాదం చోటుచేసుకున్నది. ఎన్నికల బరిలో ఉన్న సర్పంచ్ అభ్యర్థి మరణించారు. స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తున్న దామాల నాగరాజు శనివారం సాయంత్రం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఒత్తిడికి గురైన తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో కుటుంబ సభ్యులో ఆయనను దవాఖానకు తరలించారు. అయితే పరిస్థితి విషమించడంతో ఆదివారం తెల్లవారుజామున మరణించారు.

# రాగల రెండురోజులు చలి గాలులు ఉధృతం

- ఎల్లో అలర్ట్ జారీ



**టి మీడియా ,డిసెంబర్ 14, హైదరాబాద్ బ్యూరో :**
ఉత్తర, మధ్య, పశ్చిమ తెలంగాణ జిల్లాల్లో ఇవాళ, రేపు చలిగాలులు వీచే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఇవాళ ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, వరంగల్, హనుమకొండ, జనగామ, సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో శీతల గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలను జారీ చేసింది. ఆది, సోమవారాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా 3 నుంచి 4 డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వెల్లడించింది. ఉదయం, రాత్రి వేళల్లో పొగమంచు ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది

**బెంబేలెత్తుతున్న జనాలు**
గత కొద్ది రోజులుగా వరసగా రాత్రిపూట ఉష్ణోగ్రతలు పది డిగ్రీల కంటే తక్కువకు పడిపోతుండటంతో ప్రజలు బెంబేలెత్తి పోతున్నారు. బహిరంగ ప్రాంతాలు, శివారుల్లో చలిగాలుల తీవ్రత మరింత ఎక్కువగా ఉండటంతో బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. ప్రధానంగా చిన్నారులు, వృద్ధుల్లో ఆరోగ్య సమస్యలు అనేవి ఎక్కువగా తలెత్తుతున్నాయి. చర్మం పగుళ్లు బారడం, కళ్ల నుంచి నీళ్లు రావడం లాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలు ప్రాంతాల్లో రహదారులపై మంచు దుప్పటి పరుచుకున్నట్లుగా ఉంటుంది. అనేక జిల్లాల్లో ఉదయం పూట రోడ్లపై మంచు కురుస్తుండటంతో ఎదురుగా వచ్చే వాహనాలు కూడా వాహనచోదకులకు కనిపించడం లేదు. చలిగాలులు వీస్తున్న నేపథ్యంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. అవేంటో తెలుసుకుందాం.

**జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి**
చలి నుంచి రక్షణ అవసరం : ఎలర్జీ సమస్యలున్న వారు చెవులు, ముక్కు, నోటి ద్వారా చల్లగాలి లోపలికి వెళ్లకుండా జాగ్రత్తలను పాటించాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. పిల్లల నుంచి పెద్దల వరకు బయటకు వెళ్లేటప్పుడు శరీరానికి వెచ్చదనాన్ని ఇచ్చే వస్త్రాలను ధరించడం మంచిదని చెబుతున్నారు.

## 16 నుంచి యాదగిరిగుట్టలో ధనుర్మాసోత్సవాలు

- స్వామివారి నిత్య కైంకర్యాల సమయంలో మార్పులు



**టి మీడియా ,డిసెంబర్ 14, యాదగిరిగుట్ట:**
యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఈనెల 16 నుంచి వచ్చే ఏడాది జనవరి 14 వరకు ధనుర్మాసోత్సవాలు అత్యంత వైభవంగా జరుగనున్నాయి. ఇందులో భాగంగా ప్రతిరోజు ఉదయం 4.30 నుంచి 5 గంటల వరకు శ్రీస్వామివారి ఆలయ ముఖ మండపంపై ఉత్తర భాగం హాల్‌లో అమ్మవారిని వేంచేపు చేసి తిరుప్పావై కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో వెంకట్రావ్ తెలిపారు. ఈ నేపథ్యంలో స్వామివారి నిత్య కైంకర్యాల సమయంలో స్వల్పంగా మార్పు చేస్తున్నట్లు వెల్లడించారు. ఉదయం 3.30 గంటలకు సుప్రభాతంలో స్వామివారిని మేల్కొలిపి 4 నుంచి 4.30 గంటల వరకు తిరువారాధాన, 4.30 నుంచి 5 గంటల వరకు తిరుప్పావై సేవాకాలం నిర్వహిస్తామన్నారు. 5 నుంచి 6 గంటల వరకు నివేదన, చాత్మర, 6 నుంచి 7 గంటల వరకు నిజాభిషేకం, 7 నుంచి 7.45 గంటల వరకు సహస్రనామార్చన చేపడతామన్నారు. ఉదయం 7.45 నుంచి స్వామివారి సర్వదర్శనాలు ప్రారంభిస్తామన్నారు. ధనుర్మాసోత్సవాలలో భాగంగా జనవరి 14న రాత్రి 7 గంటలకు గోదాదేవి కల్యాణం, 15న ఉదయం 11.30 గంటలకు ఒడిబియ్యం కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.

## ఓటు వేయడానికి వెళ్తూ అనంతలోకాలకు




**టి మీడియా ,డిసెంబర్ 14, స్టేషన్ ఘన్‌పూర్ :**
పంచాయతీ ఎన్నికల రెండో దశలో తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి బైక్‌పై తమ స్వగ్రామానికి వెళ్తున్న ఇద్దరు యువకులు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. మృతులను హనుమకొండ జిల్లా, ఇనవోలు మండలం నందనం గ్రామానికి చెందిన బుర్రా కళ్యాణ్ (27), నవీన్ (27)గా గుర్తించారు. వీరిద్దరూ హైదరాబాద్‌లో నివసిస్తున్నారు, తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి బైక్‌పై తమ స్వగ్రామానికి బయలుదేరారు. వారు ప్రయాణిస్తున్న సమయంలో స్టేషన్ ఘన్‌పూర్ సమీపంలోని రాఘవాపూర్ వద్ద జాతీయ రహదారిపై ఒక గుర్తు తెలియని వాహనం వారి బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదం తీవ్రంగా ఉండటంతో ఆ ఇద్దరు యువకులు అక్కడికక్కడే మరణించారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ విషాద సంఘటన వారి స్వగ్రామంలో తీవ్ర విషాదఛాయలను అలుముకునేలా చేసింది.

## మమేకమై ఓటర్లకు సహాయం




**టీ మీడియా, డిసెంబర్ 14, పెద్దపల్లి:**
రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా పోలీసుల మానవీయత ప్రశంసనీయంగా నిలిచింది. పోలింగ్ కేంద్రాలకు వచ్చిన వృద్ధులు, మహిళలు, ప్రత్యేక అవసరాలున్న ఓటర్లకు పోలీసులు సహాయం అందించారు. పోలింగ్ కేంద్రాల్లో భద్రతతో పాటు ఓటర్లకు అవసరమైన మార్గనిర్దేశం, భరోసా కల్పిస్తూ చేయూతనందించి వారు సురక్షితంగా ఓటు వినియోగించకునేందుకు పూర్తి సహకారం అందించారు. పోలీసులు ప్రజలతో మమేకమయ్యారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా శాంతియుత వాతావరణంలో పోలింగ్ కొనసాగేందుకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలనే లక్ష్యంతో పోలీసులు నిరంతరం విధులు నిర్వర్తిస్తూ మానవత్వం ప్రదర్శించారు.

## చికిత్స పొందుతున్న వ్యక్తికి సాయం



**టీ మీడియా, డిసెంబర్ 4 ,పెబ్బేరు:**
పెబ్బేరు మండలం రంగాపురం గ్రామానికి చెందిన మసీద్ రాజు శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సుధారాణి రాంచంద్రారెడ్డి 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు అట్టి సహాయాన్ని వారి కుమారుడు బి వెంకటసాయిరెడ్డి నాగేశ్వర్ రెడ్డి చేతులమీదుగా అందజేశారు ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసినందుకు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# పాలేరు (ని)-గెలిచిన అభ్యర్థుల వివరాలు


**టి మీడియా, డిసెంబర్ 14, పాలేరు**

**క్రమ సంఖ్య- జిల్లా -మండలం - పంచాయతీ అభ్యర్థి పార్టీ**

1 ఖమ్మం (జిల్లా) కూసుమంచి (మం) అగ్రహారం స్వాతి కాంగ్రెస్
2 ఖమ్మం (జిల్లా) నేలకొండపల్లి (మం) అజయ్‌తండా శివాజీ కాంగ్రెస్
3 ఖమ్మం (జిల్లా) కూసుమంచి (మం) అజ్మీర హిర్మాన్ తండా అజ్మిరా ఆమని కాంగ్రెస్
4 ఖమ్మం (జిల్లా) తిరుమలాయపాలెం (మం) అజ్మీరా తండా నీలిమ కాంగ్రెస్
5 ఖమ్మం (జిల్లా) నేలకొండపల్లి (మం) అనాసాగరం రాంబాబు సిపిఎం
6 ఖమ్మం (జిల్లా) నేలకొండపల్లి (మం) అప్పలనరసింహాపురం రాజశ్రీ కాంగ్రెస్
7 ఖమ్మం (జిల్లా) నేలకొండపల్లి (మం) అమ్మగూడెంలక్ష్మీ ఇతరులు
8 ఖమ్మం (జిల్లా) నేలకొండపల్లి (మం) ఆచర్లగూడెం ఉప్పలమ్మ కాంగ్రెస్
9 ఖమ్మం (జిల్లా) ఖమ్మం రూరల్ (మం) ఆరెంపుల సతీశ్ కాంగ్రెస్
10 ఖమ్మం (జిల్లా) ఖమ్మం రూరల్ (మం) ఆరెకోడు రమాదేవి సిపిఎం
11 ఖమ్మం (జిల్లా) ఖమ్మం రూరల్ (మం) ఆరెకోడుతండా మంగమ్మ కాంగ్రెస్
12 ఖమ్మం (జిల్లా) నేలకొండపల్లి (మం) ఆరెగూడెం విశాల ఇతరులు
13 ఖమ్మం (జిల్లా) కూసుమంచి (మం) ఈశ్వరమాధారం శ్రీనివాస్ బీఆర్ఎస్
14 ఖమ్మం (జిల్లా) ఖమ్మం రూరల్ (మం) ఎం.వెంకటాయపాలెం విజయ్ కుమార్ సిపిఎం
15 ఖమ్మం (జిల్లా) తిరుమలాయపాలెం (మం) ఎద్దులచెరువు వినోద సిపిఎం
16 ఖమ్మం (జిల్లా) తిరుమలాయపాలెం (మం) ఎర్రగడ్డ కీర్తి కాంగ్రెస్
17 ఖమ్మం (జిల్లా) కూసుమంచి (మం) ఎర్రగడ్డతండ అనసూర్య కాంగ్రెస్
18 ఖమ్మం (జిల్లా) తిరుమలాయపాలెం (మం) ఏలువారిగూడెం తులసి బీఆర్ఎస్
19 ఖమ్మం (జిల్లా) నేలకొండపల్లి (మం) కట్టుకాచారం సైదులు కాంగ్రెస్
20 ఖమ్మం (జిల్లా) ఖమ్మం రూరల్ (మం) కస్నాతండా బానోత్ పాప కాంగ్రెస్
21 ఖమ్మం (జిల్లా) తిరుమలాయపాలెం (మం) కాకరవాయి ఉపేందర్ ఇతరులు
22 ఖమ్మం (జిల్లా) ఖమ్మం రూరల్ (మం) కాచిరాజుగూడెం హరి సిపిఎం
23 ఖమ్మం (జిల్లా) ఖమ్మం రూరల్ (మం) కామంచికల్‌ప్రభాకర్ రావు బీఆర్ఎస్
24 ఖమ్మం (జిల్లా) కూసుమంచి (మం) కిష్టాపురం సైదులు బీఆర్ఎస్
25 ఖమ్మం (జిల్లా) కూసుమంచి (మం) కూసుమంచికృష్ణవేణి కాంగ్రెస్
26 ఖమ్మం (జిల్లా) కూసుమంచి (మం) కేశవాపురం మమత కాంగ్రెస్
27 ఖమ్మం (జిల్లా) నేలకొండపల్లి (మం) కొంగర కృష్ణకుమారి ఇతరులు
28 ఖమ్మం (జిల్లా) ఖమ్మం రూరల్ (మం) కొండాపురంపద్మ బీఆర్ఎస్
29 ఖమ్మం (జిల్లా) తిరుమలాయపాలెం (మం) కొక్కిరేణి ప్రసాద్ కాంగ్రెస్
30 ఖమ్మం (జిల్లా) నేలకొండపల్లి (మం) కొత్త కొత్తూరు కళావతి కాంగ్రెస్
31 ఖమ్మం (జిల్లా) కూసుమంచి (మం) కొత్తూరు నీలకంఠం కాంగ్రెస్
32 ఖమ్మం (జిల్లా) కూసుమంచి (మం) కోక్యాతండా వీరయ్య కాంగ్రెస్
33 ఖమ్మం (జిల్లా) నేలకొండపల్లి (మం) కోనాయిగూడెం సైదిరెడ్డి బీఆర్ఎస్
34 ఖమ్మం (జిల్లా) నేలకొండపల్లి (మం) కోరట్లగూడెం త్రివేణి కాంగ్రెస్
35 ఖమ్మం (జిల్లా) కూసుమంచి (మం) గంగబండతండా రాజమ్మ కాంగ్రెస్
36 ఖమ్మం (జిల్లా) కూసుమంచి (మం) గట్టుసింగారం విజయ కాంగ్రెస్
37 ఖమ్మం (జిల్లా) కూసుమంచి (మం) గురవాయిగూడెం భిక్షం బీఆర్ఎస్
38 ఖమ్మం (జిల్లా) నేలకొండపల్లి (మం) గువ్వలగూడెం జ్యోతి కాంగ్రెస్
39 ఖమ్మం (జిల్లా) ఖమ్మం రూరల్ (మం) గూడూరుపాడు శ్రీదేవి సిపిఐ
40 ఖమ్మం (జిల్లా) కూసుమంచి (మం) గైగొళ్లపల్లి అనూష బీఆర్ఎస్
41 ఖమ్మం (జిల్లా) కూసుమంచి (మం) గోరీలపాడుతండా సరస్వతి కాంగ్రెస్
42 ఖమ్మం (జిల్లా) తిరుమలాయపాలెం (మం) గోల్‌తండా సుజాత కాంగ్రెస్
43 ఖమ్మం (జిల్లా) ఖమ్మం రూరల్ (మం) గోళ్లపాడు శ్రావణి బీఆర్ఎస్
44 ఖమ్మం (జిల్లా) కూసుమంచి (మం) చంద్యాతండా బోంగా నాయక్ కాంగ్రెస్
45 ఖమ్మం (జిల్లా) తిరుమలాయపాలెం (మం) చంద్రుతండా బిచ్చలిబాయి కాంగ్రెస్
46 ఖమ్మం (జిల్లా) ఖమ్మం రూరల్ (మం) చింతపల్లి మరియమ్మ బీఆర్ఎస్
47 ఖమ్మం (జిల్లా) నేలకొండపల్లి (మం) చెన్నారం నాగమణి కాంగ్రెస్
48 ఖమ్మం (జిల్లా) నేలకొండపల్లి (మం) చెరువుమాధారం ఎల్లయ్య బీఆర్ఎస్
49 ఖమ్మం (జిల్లా) కూసుమంచి (మం) చౌటపల్లి రామకృష్ణ కాంగ్రెస్
50 ఖమ్మం (జిల్లా) కూసుమంచి (మం) జక్కేపల్లి చంద్రారెడ్డి బీఆర్ఎస్
51 ఖమ్మం (జిల్లా) కూసుమంచి (మం) జక్కేపల్లి ఎస్‌సి కాలనీ లక్ష్మయ్య బీఆర్ఎస్
52 ఖమ్మం (జిల్లా) తిరుమలాయపాలెం (మం) జల్లేపల్లి రవి కాంగ్రెస్
53 ఖమ్మం (జిల్లా) కూసుమంచి (మం) జీళ్లచెరువు వెంకటరమణ కాంగ్రెస్
54 ఖమ్మం (జిల్లా) తిరుమలాయపాలెం (మం) జూపెడ నరేందర్ రెడ్డి కాంగ్రెస్
55 ఖమ్మం (జిల్లా) తిరుమలాయపాలెం (మం) జోగులపాడు వెంకన్న కాంగ్రెస్
56 ఖమ్మం (జిల్లా) ఖమ్మం రూరల్ (మం) తనగంపాడుఅశ్విని కాంగ్రెస్
57 ఖమ్మం (జిల్లా) ఖమ్మం రూరల్ (మం) తల్లంపాడు అంబేద్కర్ కాంగ్రెస్
58 ఖమ్మం (జిల్లా) తిరుమలాయపాలెం (మం) తాళ్లచెరువు వెంకటరమణ బీఆర్ఎస్
59 ఖమ్మం (జిల్లా) తిరుమలాయపాలెం (మం) తిమ్మక్కపేట సుభద్ర ఇతరులు
60 ఖమ్మం (జిల్లా) నేలకొండపల్లి (మం) తిరుమలాపురంతండా ప్రవీణ్ బీఆర్ఎస్
61 ఖమ్మం (జిల్లా) తిరుమలాయపాలెం (మం) తిరుమలాయపాలెం సుజాత కాంగ్రెస్
62 ఖమ్మం (జిల్లా) ఖమ్మం రూరల్ (మం) తీర్థాల శైలజ బీఆర్ఎస్
63 ఖమ్మం (జిల్లా) కూసుమంచి (మం) తురకగూడెం కృష్ణ కాంగ్రెస్
64 ఖమ్మం (జిల్లా) తిరుమలాయపాలెం (మం) తెట్టలపాడు నర్సమ్మ బీఆర్ఎస్
65 ఖమ్మం (జిల్లా) ఖమ్మం రూరల్ (మం) దారేడు వెంకటేశ్వర్లుసిపిఐ
66 ఖమ్మం (జిల్లా) కూసుమంచి (మం) ధర్మతండా కిరణ్మయి కాంగ్రెస్
67 ఖమ్మం (జిల్లా) కూసుమంచి (మం) నర్సింహులగూడెం కెసరిత కాంగ్రెస్
68 ఖమ్మం (జిల్లా) నేలకొండపల్లి (మం) నాచేపల్లి మౌనిక కాంగ్రెస్
69 ఖమ్మం (జిల్లా) కూసుమంచి (మం) నాయకన్‌గూడెం సైదమ్మ కాంగ్రెస్
70 ఖమ్మం (జిల్లా) నేలకొండపల్లి (మం) నేలకొండపల్లి వెంకటలక్ష్మీ బీఆర్ఎస్
71 ఖమ్మం (జిల్లా) కూసుమంచి (మం) నేలపట్ల శోభన్ బాబు కాంగ్రెస్
72 ఖమ్మం (జిల్లా) ఖమ్మం రూరల్ (మం) పడమటితండా బోడ భీమా కాంగ్రెస్
73 ఖమ్మం (జిల్లా) ఖమ్మం రూరల్ (మం) పల్లెగూడెం సృజన సిపిఐ
74 ఖమ్మం (జిల్లా) తిరుమలాయపాలెం (మం) పాతర్లపాడు సుష్మా కాంగ్రెస్
75 ఖమ్మం (జిల్లా) కూసుమంచి (మం) పాలేరు నాగేశ్వరరావు కాంగ్రెస్
76 ఖమ్మం (జిల్లా) తిరుమలాయపాలెం (మం) పిండిప్రోలు సువార్త సిపిఎం
77 ఖమ్మం (జిల్లా) కూసుమంచి (మం) పెరికసింగారం మంగమ్మ కాంగ్రెస్
78 ఖమ్మం (జిల్లా) నేలకొండపల్లి (మం) పైనంపల్లి నరేష్ కాంగ్రెస్
79 ఖమ్మం (జిల్లా) ఖమ్మం రూరల్ (మం) పొన్నెకల్లు శ్రీనివాసరావు సిపిఎం
80 ఖమ్మం (జిల్లా) ఖమ్మం రూరల్ (మం) పొలిశెట్టిగూడెం జాన్ రెడ్డి కాంగ్రెస్
81 ఖమ్మం (జిల్లా) కూసుమంచి (మం) పోచారం గురుమూర్తి కాంగ్రెస్
82 ఖమ్మం (జిల్లా) ఖమ్మం రూరల్ (మం) పోలేపల్లి మహేశ్ కాంగ్రెస్
83 ఖమ్మం (జిల్లా) తిరుమలాయపాలెం (మం) బచోడుతండా కుమారి కాంగ్రెస్
84 ఖమ్మం (జిల్లా) తిరుమలాయపాలెం (మం) బాలాజీనగర్ తండా భద్రు బీఆర్ఎస్
85 ఖమ్మం (జిల్లా) నేలకొండపల్లి (మం) బుద్దారం సత్యం కాంగ్రెస్
86 ఖమ్మం (జిల్లా) కూసుమంచి (మం) బోడియతండా బోడ వీరు కాంగ్రెస్
87 ఖమ్మం (జిల్లా) నేలకొండపల్లి (మం) బోదులబండ నాగార్జున రావు కాంగ్రెస్
88 ఖమ్మం (జిల్లా) కూసుమంచి (మం) భగత్‌వీడు వసంత లక్ష్మీ బీఆర్ఎస్
89 ఖమ్మం (జిల్లా) నేలకొండపల్లి (మం) భైరవునిపల్లి లక్ష్మణ్ రావుకాంగ్రెస్
90 ఖమ్మం (జిల్లా) ఖమ్మం రూరల్ (మం) మంగళగూడెం సత్యనారాయణ కాంగ్రెస్
91 ఖమ్మం (జిల్లా) కూసుమంచి (మం) మంగళతండా మాధవి బీఆర్ఎస్
92 ఖమ్మం (జిల్లా) నేలకొండపల్లి (మం) మంగాపురంతండా అశోకారాణి కాంగ్రెస్
93 ఖమ్మం (జిల్లా) నేలకొండపల్లి (మం) మండ్రాజుపల్లి కోటేశ్వరరావు కాంగ్రెస్
94 ఖమ్మం (జిల్లా) కూసుమంచి (మం) మల్లాయిగూడెం నరేష్ కాంగ్రెస్
95 ఖమ్మం (జిల్లా) కూసుమంచి (మం) మల్లేపల్లి భవిత కాంగ్రెస్
96 ఖమ్మం (జిల్లా) తిరుమలాయపాలెం (మం) మహ్మదాపురం మంజూ బీఆర్ఎస్
97 ఖమ్మం (జిల్లా) నేలకొండపల్లి (మం) ముజ్జుగూడెం వసంత బీఆర్ఎస్
98 ఖమ్మం (జిల్లా) కూసుమంచి (మం) ముత్యాలగూడెం అశోక్ కాంగ్రెస్
99 ఖమ్మం (జిల్లా) కూసుమంచి (మం) మునిగేపల్లి గంగా స్రవంతి ఇతరులు
100 ఖమ్మం (జిల్లా) తిరుమలాయపాలెం (మం) మేకలతండాలక్ష్మీ కాంగ్రెస్
101 ఖమ్మం (జిల్లా) తిరుమలాయపాలెం (మం) మేడిదపల్లి అనిల్ రెడ్డి కాంగ్రెస్
102 ఖమ్మం (జిల్లా) నేలకొండపల్లి (మం) మోటపురం రామారావు సిపిఐ
103 ఖమ్మం (జిల్లా) తిరుమలాయపాలెం (మం) రఘునాథపాలెం చంద్రయ్య కాంగ్రెస్
104 ఖమ్మం (జిల్లా) నేలకొండపల్లి (మం) రాజరాం పేట రామారావు కాంగ్రెస్
105 ఖమ్మం (జిల్లా) కూసుమంచి (మం) రాజుపేట మహేశ్ బీఆర్ఎస్
106 ఖమ్మం (జిల్లా) కూసుమంచి (మం) రాజుపేట బజార్ శిరీష బీఆర్ఎస్
107 ఖమ్మం (జిల్లా) నేలకొండపల్లి (మం) రాజేశ్వరపురం రంగయ్య బీఆర్ఎస్
108 ఖమ్మం (జిల్లా) నేలకొండపల్లి (మం) రామచంద్రాపురం పవన్ కాంగ్రెస్
109 ఖమ్మం (జిల్లా) నేలకొండపల్లి (మం) రాయగూడెం వేణు కాంగ్రెస్
110 ఖమ్మం (జిల్లా) తిరుమలాయపాలెం (మం) లక్ష్మీదేవిపల్లి వెంకన్న కాంగ్రెస్
111 ఖమ్మం (జిల్లా) కూసుమంచి (మం) లాల్‌సింగ్‌తండా సావిత్రి కాంగ్రెస్
112 ఖమ్మం (జిల్లా) కూసుమంచి (మం) లింగరాం తండా పుష్పవతి కాంగ్రెస్
113 ఖమ్మం (జిల్లా) కూసుమంచి (మం) లోక్యాతండావెంకటేశ్ కాంగ్రెస్
114 ఖమ్మం (జిల్లా) నేలకొండపల్లి (మం) శంకరగిరితండా సరోజిని బీఆర్ఎస్
115 ఖమ్మం (జిల్లా) నేలకొండపల్లి (మం) సదాశివపురం సురేష్ కాంగ్రెస్
116 ఖమ్మం (జిల్లా) తిరుమలాయపాలెం (మం) సుద్ధవాగుతండా రవి బీఆర్ఎస్
117 ఖమ్మం (జిల్లా) తిరుమలాయపాలెం (మం) సుబ్లేడు స్వాతి కాంగ్రెస్
118 ఖమ్మం (జిల్లా) నేలకొండపల్లి (మం) సుర్దేపల్లి సుజాత కాంగ్రెస్

## షాపింగ్ కాంప్లెక్స్‌లో అగ్నిప్రమాదం

- **కృష్ణా జిల్లా గుడివాడలో భారీ అగ్నిప్రమాదం**



**టి మీడియా, డిసెంబర్ 14, గుడివాడ :**
ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా గుడివాడలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఆదివారం తెల్లవారుజామున గుడివాడ నెహ్రూచౌక్ సెంటర్‌లోని షాపింగ్ కాంప్లెక్స్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. క్రమంగా అవి వస్త్రదుకాణాలతోపాటు మిగిలిన షాపులకు వ్యాపించడంతో అగ్నికీలలు ఎగసిపడుతున్నాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని నాలుగు ఫైర్ ఇంజిన్ల సహాయంతో మంటలను అదుపు చేసేందుకు యత్నిస్తున్నారు.ప్రమాదం జరిగిన కాంప్లెక్స్‌లో జూనియర్ కాలేజీ, ఎస్‌బీఐ బ్రాంచీ ఉన్నాయి. తొలుత సెల్‌ఫోన్ దుకాణంలో మంటలు అంటుకున్నాయని.. క్రమంగా అవి మిగతా షాపులకు వ్యాపించినట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. తెల్లవారుజామున ప్రమాదం జరగడంతో ప్రాణ నష్టం తప్పింది.

## ఎమ్మెల్యే సొంతూరులో బిఆర్ఎస్ గెలుపు

**టీ మీడియా, డిసెంబర్ 14 ,చిన్నచింతకుంట :**



మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర కాంగ్రెస్ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సొంతూరు చిన్నచింతకుంట మండలం దమగ్నాపూర్లో కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఓటమిపాలయ్యారు. గ్రామ సర్పంచ్గా బి ఆర్ ఎస్ బలపరిచిన అభ్యర్థి పావని కృష్ణయ్య శెట్టి గెలు పొందారు. కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థిపై పావని కృష్ణయ్య శెట్టి 126 ఓట్ల మెజార్టీ సాధించారు. బిఆర్ఎస్ విజయంపై సంబరాలు నిర్వహించారు.

## రైల్వే స్టేషన్‌లో పార్కింగ్ పేరుతో దోపిడీ

(మొదటిపేజీ తరువాయి..)

చార్జీ అని చెబుతున్నారు. ఫోర్ వీలర్‌కు అయితే గంటకు రూ. 50 పార్కింగ్ ఫీజు వసూలు చేస్తున్నారు. ఆ తర్వాత గంటకు రూ. 50 చొప్పున వడ్డిస్తున్నారు. 12 గంటలకు రూ. 400 నుంచి 500 తీసుకుంటున్నారు. 24 గంటలకు వెయ్యి రూపాయలు వసూలు చేస్తున్నారు. %+టూ%తో కలిపి వడ్డిస్తూ ప్రయాణీకులకు చుక్కలు చూపిస్తున్నారు. పార్కింగ్ బాదుడు మరీ ఎక్కువైపోయిందని ప్రయాణికులు వాపోతున్నారు. పార్కింగ్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తున్నారు.ఇక రైల్వేస్టేషన్‌లో నాలుగు నాన్ ప్రీమియం పార్కింగ్ ప్లేసులు ఉన్నాయి. వెస్ట్, నార్త్, ఈస్ట్ సైడ్ ఎంట్రన్స్ రోడ్డు వెంబడి పార్శిల్ బ్లాక్ వైపు.. ఇలా నాన్ ప్రీమియం పార్కింగ్ ప్లేసులు ఉన్నాయి. ఇక్కడ మూడు గంటలకు 12 రూపాయలు వసూలు చేస్తున్నారు. మూడు గంటలయ్యాక మళ్లీ మూడు గంటలకు 12 రూపాయలు చెల్లించాలి. రైల్వేస్టేషన్‌కు రోజూ లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. వీరిలో నిత్యం లక్షమందికి పైగా తమ వాహనాలను పార్కింగ్ ప్లేస్‌లో ఉంచుతారు. దీన్ని బట్టి చూస్తే ప్రయాణికుల నుంచి కోట్ల రూపాయలను దోచుకుంటున్నారని తెలుస్తోంది. ఇక విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలో 18 వేల మంది రైల్వే ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీళ్లు కూడా పార్కింగ్ దోపిడీకి గురవుతున్నారు.రైల్వేశాఖ నిబంధనల ప్రకారం పార్కింగ్ నిర్వాహకులు ఖచ్చితంగా నెలవారీ పాసులు ఇవ్వాలి. ఈ పాసుల కోసం ఎవరైనా ప్రయాణికులు అడిగితే, పాసులు పరిమితంగా ఉన్నాయని, అందరికి ఇవ్వడం సాధ్యం కాదని చెబుతూ, పార్కింగ్ దోపిడీ కొనసాగిస్తున్నారని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. పార్కింగ్ దోపిడీపై ప్రయాణికులు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా, రైల్వే అధికారులు పట్టించుకోవడం లేదు.

## పెద్దపల్లి (ని) - గెలిచిన అభ్యర్థుల వివరాలు

**క్రమ సంఖ్య -జిల్లా -మండలం - పంచాయతీ- అభ్యర్థి -పార్టీ**

1 పెద్దపల్లి (జిల్లా) జూలపల్లి (మం) అబ్బాపూర్ వెంకటేశ్వర్లు కాంగ్రెస్
2 పెద్దపల్లి (జిల్లా) జూలపల్లి (మం) కాచాపూర్ కావేరి కాంగ్రెస్
3 పెద్దపల్లి (జిల్లా) జూలపల్లి (మం) కీచులాటపల్లి తిరుపతి బీఆర్ఎస్
4 పెద్దపల్లి (జిల్లా) జూలపల్లి (మం) కుమ్మరికుంట ప్రభుదాస్ బీఆర్ఎస్
5 పెద్దపల్లి (జిల్లా) జూలపల్లి (మం) కోనరావుపేట నరేందర్ రెడ్డి ఇతరులు
6 పెద్దపల్లి (జిల్లా) జూలపల్లి (మం) చీమలపేట స్వామి ఇతరులు
7 పెద్దపల్లి (జిల్లా) జూలపల్లి (మం) జూలపల్లి అనూష బీఆర్ఎస్
8 పెద్దపల్లి (జిల్లా) జూలపల్లి (మం) తేలుకుంట సంపత్ కుమార్ ఇతరులు
9 పెద్దపల్లి (జిల్లా) జూలపల్లి (మం) నాగులపల్లి లత ఇతరులు
10 పెద్దపల్లి (జిల్లా) జూలపల్లి (మం) పెద్దాపూర్ శ్రీనివాస్ బీఆర్ఎస్
11 పెద్దపల్లి (జిల్లా) జూలపల్లి (మం) బాల్‌రాజ్‌పల్లి అంజమ్మ ఇతరులు
12 పెద్దపల్లి (జిల్లా) జూలపల్లి (మం) వడ్కాపూర్ ప్రశాంతి కాంగ్రెస్
13 పెద్దపల్లి (జిల్లా) జూలపల్లి (మం) వెంకాట్రావుపల్లి అరుణ బీఆర్ఎస్

## ముదిగొండ (మధిర-ని)-గెలిచిన అభ్యర్థుల వివరాలు

**టి మీడియా, డిసెంబర్ 14, మధిర**

| క్రమ సంఖ్య | జిల్లా | మండలం | పంచాయతీ అభ్యర్థి | పార్టీ |
|---|---|---|---|---|
| 1 | ఖమ్మం (జిల్లా) | ముదిగొండ (మం) | అమ్మపేట భద్రమ్మ | సిపిఎం |
| 2 | ఖమ్మం (జిల్లా) | ముదిగొండ (మం) | కట్టకూరు వెంకటేశ్వర్లు | కాంగ్రెస్ |
| 3 | ఖమ్మం (జిల్లా) | ముదిగొండ (మం) | కమలాపురం అంజయ్య | కాంగ్రెస్ |
| 4 | ఖమ్మం (జిల్లా) | ముదిగొండ (మం) | ఖానాపురం లక్ష్మీ | కాంగ్రెస్ |
| 5 | ఖమ్మం (జిల్లా) | ముదిగొండ (మం) | గంధసిరి రామారావు | కాంగ్రెస్ |
| 6 | ఖమ్మం (జిల్లా) | ముదిగొండ (మం) | గోకినపల్లి శ్రీనివాసరావు | కాంగ్రెస్ |
| 7 | ఖమ్మం (జిల్లా) | ముదిగొండ (మం) | చిరుమర్రి రాంబాబు | సిపిఎం |
| 8 | ఖమ్మం (జిల్లా) | ముదిగొండ (మం) | పండ్రేగుపల్లి స్వర్ణలత | బీఆర్ఎస్ |
| 9 | ఖమ్మం (జిల్లా) | ముదిగొండ (మం) | పమ్మి మాధవరావు | కాంగ్రెస్ |
| 10 | ఖమ్మం (జిల్లా) | ముదిగొండ (మం) | పెదమండవ కోటిరెడ్డి | కాంగ్రెస్ |
| 11 | ఖమ్మం (జిల్లా) | ముదిగొండ (మం) | బాణాపురం సంధ్య | కాంగ్రెస్ |
| 12 | ఖమ్మం (జిల్లా) | ముదిగొండ (మం) | మల్లన్నపాలెం వెంకటేశ్వర్లు | సిపిఎం |
| 13 | ఖమ్మం (జిల్లా) | ముదిగొండ (మం) | మల్లారం పావని | కాంగ్రెస్ |
| 14 | ఖమ్మం (జిల్లా) | ముదిగొండ (మం) | మాధాపురం నాగమణి | కాంగ్రెస్ |
| 15 | ఖమ్మం (జిల్లా) | ముదిగొండ (మం) | ముత్తారం మమత | కాంగ్రెస్ |
| 16 | ఖమ్మం (జిల్లా) | ముదిగొండ (మం) | ముదిగొండ ఉపేందర్ | సిపిఎం |
| 17 | ఖమ్మం (జిల్లా) | ముదిగొండ (మం) | మేడిపల్లి జగన్నాథం | కాంగ్రెస్ |
| 18 | ఖమ్మం (జిల్లా) | ముదిగొండ (మం) | యడవల్లి భారతమ్మ | కాంగ్రెస్ |
| 19 | ఖమ్మం (జిల్లా) | ముదిగొండ (మం) | యడవల్లి లక్ష్మీపురం స్వాతి | సిపిఎం |
| 20 | ఖమ్మం (జిల్లా) | ముదిగొండ (మం) | లక్ష్మీపురం సలీమున్నీసా బేగం | బీఆర్ఎస్ |
| 21 | ఖమ్మం (జిల్లా) | ముదిగొండ (మం) | వనంవారి క్రిష్టాపురం సరళ | కాంగ్రెస్ |
| 22 | ఖమ్మం (జిల్లా) | ముదిగొండ (మం) | వల్లభి భిక్షం | కాంగ్రెస్ |
| 23 | ఖమ్మం (జిల్లా) | ముదిగొండ (మం) | వల్లాపురం కవిత | సిపిఎం |
| 24 | ఖమ్మం (జిల్లా) | ముదిగొండ (మం) | వెంకటాపురం బాలచందర్ | కాంగ్రెస్ |
| 25 | ఖమ్మం (జిల్లా) | ముదిగొండ (మం) | సువర్ణాపురం నాసరయ్య | కాంగ్రెస్ |

# జోకిన్ ఇండియా

(మొదటి పేజీ తరువాయి..)

తాజాగా దేశీయ ఎగుమతుల విలువ చరిత్రలో చూడనటువంటి స్థాయికి దిగజారింది. మేకిన్ ఇండియా స్కీమ్‌లో భాగంగా స్వదేశీ కంపెనీలకు ప్రోత్సాహకాలు ఇవ్వకపోవడంతోనే ఎగుమతుల్లో క్షీణత నమోదైనట్టు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇటీవలి ఇండిగో విమాన సంక్షోభం యావత్తు ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచింది. భారత కంపెనీల పనితీరుపై పెద్దయెత్తున చర్చ జరిగింది.

ఈ సందర్భంగా విమానయాన సేవలందించే 'ఆన్ అరైవల్' సంస్థ సహ వ్యవస్థాపకుడు, సీఈవో అంకిత్ సావంత్ చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. భారత విమానయాన రంగం పూర్తిగా విదేశాలపై ఆధారపడి నడుస్తున్నదని, అద్దె ప్రాతిపదికన కార్యకలాపాలు సాగిస్తున్నదని అంకిత్ ఎద్దేవా చేశారు. అంతేకాదు, భారత విమానయాన రంగానికి అవసరమైన ఏ పరికరాన్ని కూడా స్వదేశీ కంపెనీలు తయారు చేయట్లేదని, ఆఖరికి విమానాశ్రయాల్లో వినియోగించే ట్రాలీలు కూడా విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సిన దుస్థితి ఉన్నదని విమర్శించారు. భారత పైలట్లలో ఒక్కరికి కూడా స్వదేశంలో ట్రైనింగ్ ఇచ్చే పరిస్థితి లేదని, రెట్రో ఫిట్టింగ్ (విమానాల అప్‌గ్రేడ్) కూడా ఇక్కడ జరగదని తేల్చి చెప్పారు.

**ఇప్పుడు స్వదేశీ నినాదం**

టారిఫ్‌లు, విదేశీ వలసలపై కఠిన ఆంక్షలు, హెచ్-1బీ వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచు తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకొన్న నిర్ణయాలతో మోదీ దౌత్యంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. విదేశాంగ దౌత్యంలో మోదీ ప్రభుత్వం విఫలమైందంటూ ఆరోపణలు గుప్పుమంటున్నాయి. నష్టనివారణ చర్యలకు దిగిన మోదీ.. హఠాత్తుగా 'స్వదేశీ' నినాదాన్ని మళ్లీ ఎత్తుకొన్నారు. దేశీయ కంపెనీలను కాపాడుకోవాలని ప్రకటించారు. అయితే, 11 ఏండ్ల కిందట ప్రారంభించిన 'మేకిన్ ఇండియా'ను ఇప్పటివరకు ఎం దుకు గాలికొదిలేశారని పలువురు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ఉద్యోగ కల్పన, ఉత్పాదకత, కంపెనీలకు ప్రోత్సాహకాల్లో బీజేపీ ప్రభుత్వం విఫలమైందని మండిపడుతున్నారు.

**భవిష్యత్తు రంగాల్లోనూ అంతే!**

రాబోయే భవిష్యత్తులో రోబోటిక్స్, ఏఐ, ఆటోమేషన్‌లదే అగ్రస్థానమని ఇప్పటికే నిపుణులు తేల్చి చెప్పారు. దీనికి తగ్గట్టు జపాన్, చైనా, దక్షిణకొరియా తదితర దేశాలు ఆయా దేశాల నేషనల్ ఇండస్ట్రియల్ పాలసీలో దీన్ని భాగం చేస్తూ తమ ప్రణాళికలను సిద్ధం చేస్తూ ఉండగా.. భారత్ మాత్రం ఈ విషయంలో మీనమేషాలు లెక్కిస్తున్నది. కీలకమైన హై-ఎండ్ మోటార్లు, సెన్సార్లు, అక్చుయేటర్లు, బ్యాటరీలు, ఎంబెడెడ్ కంట్రోల్ సిస్టమ్ వంటి పరికరాలను కూడా విదేశాల నుంచే దిగుమతి చేసుకొంటున్నది. 'స్టార్టప్ ఇండియా' పేరిట ప్రారంభమైన రోబోటిక్, ఆటోమేషన్ కంపెనీలకు కూడా తగిన ప్రోత్సాహకాలను అందించడంలేదు. దీంతో భవిష్యత్తు సాంకేతిక రంగాల్లో భారత్ వెనుకబడటం ఖాయమని, విదేశాలపై ఆధారపడుకుంటూ పోతే, అది దేశ భద్రతకు కూడా సమస్యగా మారవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**పథకం వైఫల్యాలు ..**

ప్రారంభం: 25 సెప్టెంబర్, 2014లక్ష్యం: స్వదేశీ కంపెనీలకు చేయూత, ఉద్యోగాల సృష్టిగడిచిన ఐదేండ్లలో మూతబడ్డ కంపెనీలు- 2 లక్షలు.అర్హతకు తగిన ఉద్యోగం లేని వారు-22 కోట్ల మంది
కనుమరుగైన (విలీనం) ప్రభుత్వ రంగ బ్యాంకులు-15,కేంద్రం పెట్టుబడుల ఉపసంహరించుకొన్న పీఎస్‌యూలు-179,8 ఏండ్లలో భారత్‌కు గుడ్‌బై చెప్పిన విదేశీ కంపెనీలు-3,552,11 ఏండ్లలో భారత పౌరసత్వాన్ని వదులుకొన్నవారు- 17 లక్షల మంది ఎగుమతులు అప్పుడు.. ఇప్పుడు1947-48లో అంతర్జాతీయంగా భారత వస్తు ఎగుమతుల వాటా- 2.2 శాతం2024-25లో అంతర్జాతీయంగా భారత వస్తు ఎగుమతుల వాటా- 1.5 శాతం ఎగుమతులు పెరిగితే లాభమేంటి?దేశ పరపతి పెరుగుతుంది.అంతర్జాతీయంగా ప్రాతినిథ్యం దక్కుతుంది. విదేశీ కరెన్సీ నిల్వలు పెరుగుతాయి. దేశీయంగా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. దౌత్య సంబంధాలు బలపడతాయి.

## సర్పంచ్‌గ దార రాజ్ కుమార్ గెలుపు

**టీ మీడియా,డిశంబర్ 14,ధర్మారం:**



స్థానికంగా జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో మండలంలోని బొమ్మారెడ్డి పల్లి గ్రామస్తుడు యువకుడు దార రాజ్ కుమార్ అఖండ విజయాన్నినమోదుచేసి, గ్రామానికినూతన సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. ప్రత్యర్థులపై ఊహించని విధంగా భారీ మెజార్టీని సాధించి,ఈ ఎన్నికల్లోతన తిరుగులేని ప్రజాదారణను చాటుకున్నారు. ఎన్నికల ఫలితాల్లో రాజు సాధించిన మెజార్టీ గ్రామంలో గతంలో ఎన్నడూ లేనంత ఎక్కువఅని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ భారీమెజార్టీ ఆయనపై ప్రజలకు ఉన్నఅపారమై ననమ్మకాన్ని, నిస్సందేహమైన ప్రజాదారణను స్పష్టంచేస్తోంది. ఈవిజయంపట్ల గ్రామప్రజలుత మసంతోషాన్ని వ్యక్తం చేస్తూ, హర్షాతిరేకాలను ప్రకటించారు. తనవిజయాన్నిగ్రామ ప్రజలవిజయంగా అభివర్ణించారు. వారినమ్మకమే నాకుబలం" అనిఆయనతెలియజేశారు.గ్రామాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధిపథంలో నడిపించడం, రోడ్లు,నీరు, విద్యుత్సావతకు ఉపాధిరంగాలల్లోశిక్షణ వంటికనీస సదుపాయాలను మెరుగుపరచడం. ప్రభుత్వ పథకాలను అర్హులందరికీ పారదర్శకంగా చేరవేయడం. కొత్తఆశలతోగ్రామ ప్రజలుదారరాజు మద్దతుదారులు, గ్రామప్రజలు ఈవిజయాన్ని ఉత్సవంగా జరుపుకున్నారు. నూతన సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామం కొత్త పుంతలు తొక్కనుందని, అభివృద్ధి చెందుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## అవ్వకి గోదావరిఖని వన్ టౌన్ పోలీసుల చేయూత

**టీ మీడియా,డిసెంబర్ 14,రామగుండం క్రైమ్:**



రామగుండం పోలీస్ కమిషనరేట్, పెద్దపల్లి జోన్, ధర్మారం మండలంలో ఆదివారం నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా పైడిచింతలపల్లి గ్రామంలోని పోలింగ్ కేంద్రంలో హృదయాలను తాకే ఘటన చోటు చేసుకుంది.ఓటు హక్కు వినియోగించుకునేందుకు వచ్చిన వృద్ధ అవ్వ నడవలేని పరిస్థితిలో ఉండటాన్ని గమనించిన అక్కడ విధులు నిర్వహిస్తున్న గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ కానిస్టేబుళ్లు మానవీయత చాటుకున్నారు. అవ్వను వీల్‌చైర్‌లో పోలింగ్ కేంద్రం లోపలికి తీసుకెళ్లి, అవసరమైన సహాయం అందిస్తూ ఆమె ఓటు హక్కు వినియోగించుకునేలా పోలీస్ సిబ్బంది తోడ్పాటు అందించారు.ఈ ఘటన అక్కడున్న ప్రజల మనసులను ఆకట్టుకోగా, ఎన్నికల విధుల్లో పోలీస్ శాఖ కేవలం భద్రతకే పరిమితం కాకుండా సేవాభావంతో పనిచేస్తోందని మరోసారి రుజువైంది. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనదనే భావనతో పోలీసులు చూపిన ఈ మానవీయతకు ఓటర్లు హర్షం వ్యక్తం చేస్తూ ప్రశంసలు తెలిపారు.

## ప్రజలకు సేవ చేసే వారిని ఎన్నుకోండి

- **ఎమ్మెల్యే విజ్జన్న**

**టీ మీడియా, డిసెంబర్ 14, పెద్దపల్లి రూరల్:**



పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన భాగంగా మండల గ్రామాలలో పెద్ద బొంకూర్, రాఘవాపూర్, రంగాపూర్, మారేడుగొండ, గుర్రాంపల్లి మరియు రాగినేడు, కంగార్తి, ఫలితం, కాసుపల్లి, తరుకలా మద్దకుంత, గ్రామాల్లో గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్యే పాల్గొని, మాట్లాడుతూ, అనేక ప్రభుత్వసంక్షేమ పథకాలు, గ్రామ గ్రామాన, అందిస్తున్నామని, ప్రజలందరూ గమనించి, గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని, ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు గ్రామస్తులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.